తెలుగు దినపత్రిక

ప్రభాత jayabheridaily.com

# జయభేరి


ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 01
సంచిక : 111

పేజీలు : 5
వెల : 4

మల్కాజిగిరి

సోమవారం, 06-11-2023


## జయభేరి అక్షర తూటా




పాపం షర్మిల తెలంగాణలో అన్యాయం అయిపోయింది..
కెసిఆర్ ఖమ్మంలో వెళ్లి ఏకశకాలు ఆడుతున్నడు..
ముచ్చటగా మూడవసారి మా అయ్యని సీఎం కావాలి అని
కేటీఆర్ సారు కోరుతున్నడు...

ఎహే బిజెపి బీఆర్ఎస్ లు రెండు ఒకటే అంటుంది
కాంగ్రెస్ పార్టీ...
కాదు కాదు కాంగ్రెస్ టిఆర్ఎస్ ఒకటి అంటుంది బిజెపి...

దీనమ్మ జీవితం..
అన్ని పార్టీలదీ ఒకటే దారి...
ఆ పార్టీ మీద ఈ పార్టీ.. ఈ పార్టీ మీద ఆ పార్టీ....

ఓటేసే ఓటర్ అన్న ఈ దునియాల రాజకీయ పార్టీలన్నీ
ర★★★ మాటలు చెబుతున్నయి...

ఇక ఓటు ఎవరికి వేయాల్నో జరా...
బరాబర్ ఆగే పీచే దేక్కె ఓట్ డాలో....
సమజ్ అయిందా.. లేకపోతే మళ్ళీ వచ్చే ఐదు ఏళ్లకు
నువ్వే బానిసవుగా మారతావ్....

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889



# ప్రధాని మోదీ కి స్వాగతం

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. మంగళవారం భారీ సభను నిర్వహించేందుకు బీజేపీ నాయకత్వం సిద్ధమవుతోంది. ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో బీజేపీ నిర్వహించే బీసీ గర్జన సభలో అయన పాల్గొంటారు. డిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో సాయంత్రం ఐదున్నర గంటలకు బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకుంటారుఅనంతరం అక్కడ నుండి నేరుగా ఎల్ బి స్టేడియంలో బహిరంగ సభకు హాజరవుతారు.సభ ముగిసిన అనంతరం ప్రధాని ఢిల్లీకి తిరుగు ప్రయాణం చేస్తారు. ఎల్బి స్టేడియంలో జరగబోయే బీసీ గర్జన సభ పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రాష్ట్ర బీజేపీ సైతం ఈ సభను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. లక్ష మందిని సభకు తరలించేందుకు పార్టీ ఏర్పాటు చేస్తుంది. సభ ఏర్పాట్లను పార్టీ ప్రతినిధుల బృందం పరిశీలిస్తోంది. అజెండాతోనే ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నట్లు బీజేపీ నేతలు చెబుతున్నారు.ఇటీవలే సూర్యాపేట సభలో కేంద్ర మంత్రి అమిత్ షా ప్రసంగిస్తూ తెలంగాణలో బీజేపీ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి బీసీ అని ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణుల్లో మరింత జోష్ పెరిగింది. బీసీ సీఎం అంశాన్నే బీజేపీ నాయకులు ప్రచార అస్త్రంగా వాడి ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేయనున్నారు. తెలంగాణలో మెజారిటీ ఓటర్లు అయిన బీసీ ఓట్లను రాబట్టుకునే దిశగా బీజేపీ పావులు కదుపుతోంది. తెలంగాణలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలను అన్నీ పార్టీలు కేవలం ఓటు బ్యాంక్ లాగా చూస్తున్నాయే తప్ప వారికి రాజ్యాధికారం ఇవ్వాలని ఒక్క బీజేపీకి తప్ప మరే పార్టీకి లేదన్న కోణంలో బీజేపీ నేతలు ప్రచారం చేస్తున్నారు. బిసిలకు బీజేపీతో రాజ్యాధికారం సాధ్యమని ప్రచారాలు చేస్తున్నారు.నవంబర్ 7న హైదరాబాద్ లో నిర్వహించే బీసీ గర్జన సభలో బిసి డిక్లరేషన్ ప్రకటించనున్నట్లు సమాచారం. బీజేపీ బిసి డిక్లరేషన్ ప్రకటిస్తే అందులో ఎలాంటి అంశాలు,హామీలు ఉంటాయని బీజేపీతో పాటు ఇటు ప్రత్యర్థులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



# మేము చేసి చూపించాం

జయభేరి, కొత్తగూడెం :

కాంగ్రెస్ పాలనలో సింగరేణి నష్టాల్లో ఉండేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం లాభాల్లోకి తీసుకొచ్చిందని సీఎం కేసీఆర్ తెలిపారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన చేయని పనులు బీఆర్ఎస్ చేసిందన్నారు. ఎన్నికల్లో అభ్యర్థి గుణగణాలు చూసి ఓటు వేయాలని సీఎం కేసీఆర్ అన్నారు. ఆదివారం కొత్తగూడెం ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న సీఎం కేసీఆర్.... కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేశారు. కాంగ్రెస్ పాలనలో సింగరేణి నష్టాల్లో ఉండేదన్నారు. తెలంగాణ ఏర్పడిన వెంటనే సింగరేణి ఉద్యోగులకు 3 శాతం ఇంక్రిమెంట్ ఇచ్చామన్నారు. ప్రత్యర్థుల్ని విమర్శించేందుకు బూతులు మాట్లాడుతున్నారని, అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. అభ్యర్థి వెనుక పార్టీ ఉంటుందని, ఆ పార్టీ వైఖరి చూసి అభ్యర్థులను గెలిపించాలన్నారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో చేయని పనులు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాంలో సింగరేణి టర్నోవర్ రూ.11 వేల కోట్లు మాత్రమేనన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగూడెం జిల్లా ఏర్పాటు చేసిందని, ప్రభుత్వ వైద్య కళాశాల ఇచ్చిందన్నారు. నియోజకవర్గంలో 13,500 ఎకరాల పోడు భూమికి పట్టాలు ఇచ్చామన్నారు. సీతారామ ప్రాజెక్టు పనులు 70 శాతం పూర్తయ్యాయని, వచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వంలో తానే వచ్చి సీతారామ ప్రాజెక్టు ప్రారంభిస్తానని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంలో వనమా వెంకటేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీఎం కేసీఆర్ కోరారు.

ఎన్నికలొస్తే అబద్ధాలు చెప్పడం, బూతులు తిట్టుకోవడం, మోసపూరిత వాగ్దానాలు చేయడం దేశంలో జరుగుతున్న తంతు అని సీఎం కేసీఆర్ అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియ ఉందని, ప్రజల చేతిలో ఉన్న వజ్రాయుధం ఓటు అన్నారు. ప్రజలు కోరుకున్న వాళ్లు గెలిచినప్పుడే ప్రజల గెలుపు సాధ్యమవుతుందన్నారు. మూడు పార్టీల నుంచి ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉంటారని, ఆ ముగ్గురిలో ఎవరు మంచి వ్యక్తో ఆలోచించి ఓటు వేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన వెంటనే సింగరేణి నడకను మార్చేశామన్నారు. అధికారంలోకి రాగానే 3 శాతం ఇంక్రిమెంట్ ఇచ్చామన్నారు. సింగరేణి టర్నోవర్ ను రూ.33 వేల కోట్లకు తీసుకెళ్లామన్నారు. గతంలో సింగరేణి లాభాలు రూ.419 కోట్లు ఉంటే, రూ.2,184 కోట్లకు తీసుకెళ్లామన్నారు. ఈ దసరాకు సింగరేణి కార్మికులకు రూ.700 కోట్ల లాభం పంచినట్లు తెలిపారు. తెలంగాణ ఏర్పడక ముందు సింగరేణిలో 6400 ఉద్యోగాలు ఉంటే, తొమ్మిదిన్నర ఏళ్లలో 19,463 మంది ఉద్యోగాలకు పెంచామని సీఎం కేసీఆర్ తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగాలు కాంగ్రెస్ యూనియన్ తొలగించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించామన్నారు. గతంలో కార్మికులు చనిపోతే రూ.లక్ష ఇచ్చి చేతులు దులుపుకునేవాళ్లని, ఇప్పుడు రూ.10 లక్షలు ఇస్తున్నామని సీఎం కేసీఆర్ తెలిపారు.

# వాయు కాలుష్యం ఎఫెక్ట్.. ఢిల్లీలో స్కూళ్లు బంద్!



జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 5 :

దేశ రాజధాని దిల్లీలో వాయు నాణ్యత రోజురోజుకు పతనమవుతోంది. ఈ నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వాయు కాలుష్యం నేపథ్యంలో.. ప్రైమరీ స్కూళ్లను ఈ నెల 10 వరకు మూసివేస్తున్నట్టు ప్రకటించింది. 612 తరగతుల విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాస్‌లు నిర్వహించాలని వెల్లడించింది. "దిల్లీలో వాయు కాలుష్యం స్థాయి చాలా ఎక్కువగా ఉంది. అందుకే.. ఈ నెల 10 వరకు ప్రైమరీ స్కూళ్లను మూసివేస్తున్నాము. 612 తరగతుల వారికి భౌతిక క్లాసులు కాకుండా.. ఆన్‌లైన్‌లో పాఠాలు చెప్పాలి," అని దిల్లీ విద్యాశాఖ మంత్రి అతిశి ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. వాస్తవానికి.. దిల్లీలో శుక్రవారమే వాయు నాణ్యత దారుణంగా పతనమైంది. ఫలితంగా.. ప్రైవేటు ప్రభుత్వ ప్రైమరీ స్కూళ్లకు సెలవు ప్రకటించారు దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్. ఆదివారం ఉదయం.. దిల్లీలో వాయు నాణ్యత దారుణంగా మారింది. కనిష్ఠ ఉష్ణోగ్రత 15.8 డిగ్రీలకు చేరింది. సాధారణ కన్నా ఇది ఒక డిగ్రీ ఎక్కువే. శనివారం సాయంత్రం 4 గంటల నుంచి ఆ దివారం ఉదయం 7 గంటల మధ్యలో వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 460 నుంచి 415కి మిగతా 2 లో



## బైక్ ర్యాలీతో ప్రతిపక్షాలకు చెమటలు పట్టాయి


4 లో



# కమలంలో సీనియర్లు తొడగొట్టారు.. వెనక్కి తగ్గారు

జయభేరి, హైదరాబాద్, నవంబర్ 5 :

తెలంగాణలో బీఆర్ఎస్కు ప్రత్యామ్నాయం తామేనంటూ ప్రతి వేదికపై ప్రచారం చేస్తూ హడావుడి చేసిన కమలదళం.. సరిగ్గా ఆ సమయం వచ్చేసరికి తటాపటాయిస్తోందనే చర్చ జరుగుతోంది. పైగా ఎంపీలు, ఎమ్మెల్యేలుగా గెలిచిన వాళ్లు అసెంబ్లీకి పోటీ చేయాల్సిందేనంటూ ఆరు నెలలుగా హైకమాండ్ ప్రెషర్ పెడుతున్నా.. సీనియర్లలో కదలికే లేదని టాక్. సీనియర్లంతా తాము పార్లమెంట్ ఎన్నికల్లోనే పోటీ చేస్తామని చెబుతూ అసెంబ్లీ బరి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని టాక్ వినిపిస్తుంది.బీజేపీ అభ్యర్థుల జాబితా ఎప్పుడెప్పుడు వస్తుందా అని కార్యకర్తలు తెగ ఎదురుచూశారు. మొత్తానికి 52 మందితో ఫస్ట్ లిస్ట్ విడుదల చేశారు. కానీ, ఆ లిస్టులో ఎక్కడా సీనియర్లు కనిపించలేదు. రాజాసింగ్, ఈటల రాజేందర్, రఘునందన్ మినహా. ఇక రెండో లిస్టులోనైనా సీనియర్లు ఉంటారనుకుంటే అందులోనూ కార్యకర్తలకు నిరాశే ఎదురైంది.గెలిచేది తామేనంటారు, కానీ పోటీ చేయరు. పోటీచేయాల్సిన వాళ్లు పార్టీలో ఉండరు, పార్టీలో ఉన్నవాళ్లు పోటీ చేయరు. ఈ రెండు స్టేట్మెంట్లు దాదాపు ఒకేలా ఉన్నా.. విడమరిచి చూస్తే ఒక్కో సెంటెన్స్లో చాలా అర్థం కనిపిస్తుంది. తెలంగాణలో అధికారం మాదే..! ఇప్పటికీ ఇదే మాట వినిపిస్తోంది భారతీయ జనతా పార్టీ నేతల నుంచి.. కానీ, ఆ డైలాగులు ఎవరైతే చెబుతున్నారో, గెలుస్తామని ధీమాగా చెబుతున్నారో.. వాళ్లే పోటీకి దూరంగా ఉన్నారు. స్వయాన పార్టీకి మిగతా 2 లో



## గౌడన్నా.. నీ తోడెవరన్నా

2 లో

# నేడు రేవంత్.. బండి సంజయ్ నామినేషన్లు

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఘట్టం కీలక దశకు చేరుకుంది. నామినేషన్ల పర్వం మొదలు కావడంతో ముఖ్య నాయకులంతా నామినేషన్లు వేయడానికి రెడీ అవుతున్నారు. టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఎంపీ బండి సంజయ్ నేడు నామినేషన్లు వేయనున్నారు. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నేడు నామనేషన్ దాఖలు చేయనున్నారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి నామినేషన్ వేయనున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కామారెడ్డిలో కూడా రేవంత్ పోటీ చేస్తున్నారు. ఎంపీ బండి సంజయ్ కూడా కరీంనగర్‌లో నామినేషన్ వేయనున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఈనెల 8న ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి రానున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎనుముల రేవంత్‌రెడ్డి 2007లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో నిలిచి విజయం సాధించారు. ఆ తర్వాత 2009లో తెదేపా తరపున కొడంగల్ అసెంబ్లీ స్థానానికి పోటీచేసి 5976 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2014 ఎన్నికలలో వరుసగా రెండోసారి తెదేపా నుంచి బరిలో నిలిచి 14614 ఓట్ల మెజార్టీతో గెలిచారు.



భారాస నుంచి అభ్యర్థిగా రంగంలోకి దిగిన పట్నం నరేందర్‌రెడ్డి 2010లో ఓమారు, 2015లో మరోమారు స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా గెలిచారు. 2018 అసెంబ్లీ ఎన్నికలలో తెరాస తరపున నిలబడి 9379 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గజ్వేల్‌లోనూ హుజూరాబాద్ ఫలితమే పునరావృతం అవుతుందని గజ్వేల్ బీజేపీ అభ్యర్థి ఈటల



రాజేందర్ అన్నారు. 7వ తేదీన గజ్వేల్‌లో నామినేషన్ వేస్తున్నానని ప్రజలంతా తరలి రావాలని ఈటల కోరారు. సిఎం కేసీఆర్ ఈ నెల 9వ తేదీన నామినేషన్ వేయనున్నారు. గజ్వేల్, కామారెడ్డిలో కేసీఆర్ 9వ తేదీన నామినేషన్ వేయనున్నారు. కేసీఆర్ పోటీ చేస్తున్న రెండు నియోజకవర్గాల్లో కాంగ్రెస్, బీజేపీల తీవ్ర పోటీ నెలకొంది.

మొదటిపేజీ తరువాయి

## దిల్లీలో స్కూళ్లు బంద్!

పడిపోయింది. ఏక్యూఐ అనేది 050 మధ్యలో ఉంటే అది సాధారణంగా పరిగణిస్తారు. 51100గా ఉంటే సంతృప్తికరంగా ఉన్నట్టు. 101200గా నమోదైతే మాడరేట్‌గా ఉందని అర్థం. 201300గా ఉంటే వాయు నాణ్యత క్షీణిస్తోందని తెలుసుకోవాలి. 301400 మధ్యలో ఉంటే వాయు నాణ్యత వేగంగా పడిపోతోందని, 401500 మధ్యలో ఉంటే పరిస్థితి విషమిస్తోందని అర్థం చేసుకోవాలి. ఇక 500 దాటితే.. పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నట్టు. తాజా పరిస్థితుల మధ్య దిల్లీ ప్రజల్లో అనారోగ్య సమస్యలు సైతం మొదలయ్యాయి. చాలా మంది.. తమ కళ్లు నొప్పులుగా ఉన్నాయని ఫిర్యాదు చేస్తున్నారు. దిల్లీతో పాటు దేశంలోని మరో రెండు నగరాల్లో వాయు కాలుష్యం చాలా ఆందోళనకరంగా మారింది. స్విస్ గ్రూప్ ఐక్యూఎయిర్ ప్రకారం.. ఆదివారం, వాయు నాణ్యత అత్యంత దారుణంగా ఉన్న ప్రపంచ దేశాల్లోని టాప్ 10 నగరాల్లో.. మూడు ఇండియాలోనే ఉన్నాయి. అవి దిల్లీ, ముంబై, కోల్‌కతా. వాయు నాణ్యత వేగంగా క్షీణిస్తున్న నగరాల్లో దిల్లీ అయితే ఏకంగా మొదటి స్థానంలో ఉండటం విశేషం. కోల్‌కతా 3వ స్థానం, ముంబై 6వ స్థానంలో ఉంది. లాహోర్ 2వ స్థానం, ధాకా 4, కరాచీ 5వ స్థానాల్లో ఉన్నాయి.

## తొడగొట్టారు.. వెనక్కి తగ్గారు

రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తే.. అసెంబ్లీకి పోటీ చేయను, లోక్సభ ఎన్నికలే నా టార్గెట్ అంటుంటే.. ఇక కింది స్థాయి నేతల పరిస్థితేంటీ..? ఇదే ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా వినిపిస్తున్న ప్రశ్న.బీజేపీ గ్రాఫ్ పీక్స్లో ఉన్నప్పుడు.. సూపర్30 మాదిరి ఫస్ట్ లిస్ట్ విడుదల చేస్తామన్నారు. ఆ జాబితాలో ఎమ్మెల్యేలుగా గెలిచిన వాళ్లు, ఎంపీలుగా ఉన్న వాళ్లు, పబ్లిక్లో ఇమేజ్ ఉన్న వాళ్లు ఉంటారని చెప్పుకొచ్చారు పార్టీ ముఖ్యనేతలు. కిషన్రెడ్డితో సహా ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా ఉన్నవాళ్లంతా పోటీ చేస్తారనే అనుకున్నారు. తీరా చూస్తే చాలామంది సీనియర్లు పోటీకి దూరంగా ఉన్నారు. పైగా డైరెక్ట్ స్టేట్మెంట్స్ కూడా ఇచ్చేస్తున్నారు. తాము ఈసారి అసెంబ్లీకి పోటీ చేయడం లేదంటున్నారు..ఓవైపు నామినేషన్లకు అందరూ సిద్ధం అవుతుంటే.. టికెట్ ఇస్తాం రండి అని అధిష్టానం పిలుస్తుంటే.. ఈ సమయంలో పోటీకి దూరం అని స్టేట్మెంట్లు ఇవ్వడం ఏంటి? పార్టీ ముఖ్యులకు తెలుస్తోందో లేదో గానీ తెలంగాణ సమాజానికి మాత్రం ఇది రాంగ్ సిగ్నల్ పంపుతోంది. బండి సంజయ్, అరవింద్ ధర్మపురి, సోయం బాపూరావు వంటి వాళ్లు సైతం అయిష్టంగానే అసెంబ్లీ బరిలో దిగారనేది పార్టీలోని కొందరు చెబుతున్న మాట. ప్రస్తుతానికి నలుగురు ఎంపీల్లో ముగ్గురు అసెంబ్లీకి పోటీ చేస్తున్నారు. అయితే ఇక్కడే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, సీనియర్ లీడర్ విజయశాంతి.. వీళ్లందరూ ఎందుకు పోటీ చేయడం లేదనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇదంతా చూస్తుంటే బీజేపీ సీనియర్ల అభిమతం ఎలా ఉందో గానీ.. ఇటు క్యాడర్లో, అటు ప్రజల్లో ఇదే చర్చ జరుగుతోంది. పైగా ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోతే.. మళ్లీ వాళ్లనే పార్లమెంట్ బరిలో కూడా దింపుతారు. సో, రెండుసార్లు భారీగా ఖర్చు పెట్టుకోవాల్సి వస్తుంది. ఇప్పుడు పోటీ చేయకపోవడానికి ఈ భయం కూడా ఓ కారణం అన్న చర్చ మొదలైంది.గద్వాల జేజమ్మ డీకే అరుణ తాను పోటీ చేయడం లేదని తేల్చి చెప్పేశారు. బీజేపీలోని మరో సీనియర్ నేత జితేందర్ రెడ్డి సైతం పోటీకి దూరంగా ఉన్నారు. ఆయన బదులు తన కుమారుడికి బీఫామ్ ఇప్పించుకున్నారు. ఇక మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కూడా లోక్సభకే పోటీ తప్పా.. అసెంబ్లీకి కాదంటున్నారు. ఎంపీ లక్ష్మణ్ తాను రాజ్యసభ సభ్యుడి అంటూ చెబుతున్నారు. మరో సీనియర్ లీడర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని గవర్నర్ స్థానంలో పంపించారు. ఇక మల్కాజిగిరి అసెంబ్లీ నుంచి పోటీచేస్తారని ప్రచారం జరిగిన రామచంద్రరావు.. వీళ్లంతా పోటీకి దూరంగానే ఉన్నారు.ఇలా అసెంబ్లీ ఎన్నికలకు దూరంగా ఉండడాన్ని బీజేపీ అధిష్టానం ఏమనుకుంటోందో గానీ.. క్యాడర్ మాత్రం ఓటమిని ముందే అంగీకరించినట్లేనని ఫీల్ అవుతోంది. పైగా రోజుకో సీనియర్ లీడర్ వెళ్లిపోతున్నా, ఉన్న సీనియర్లు పోటీ చేయబోమని చెప్పేస్తున్నా జాతీయ నాయకత్వం లైట్ తీసుకోడాన్ని కూడా కొందరు సహించలేకపోతున్నారు. ఇంతే స్తబ్దుగా ఉంటే మాత్రం.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి పార్టీ ఉనికి కోల్పోయిన ఆశ్చర్యం లేదనే అభిప్రాయాన్ని గట్టిగానే వినిపిస్తోంది.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి లాంటి వాళ్లు బీఆర్ఎస్ను ఓడించేది కాంగ్రెస్సేనంటూ వెళ్లిపోయారు. పార్టీలో చేరిన స్వామిగౌడ్, దాసోజు శ్రవణ్ లాంటి నేతలను నిలుపుకోలేకపోయారు. అంటే పోటీ చేస్తారనుకున్న వాళ్లు ఉండరు.. ఉన్నవాళ్లు పోటీ చేయరు. అటు హైకమాండ్ కూడా పోటీ చేయాల్సిందే అని గట్టిగా చెప్పదు. ఇలా అయితే ఇక బీజేపీకి మిగిలేదేంటి? బీజేపీలో మిగిలేదెవరు? కిషన్ రెడ్డి, డీకే అరుణ, విశ్వేశ్వర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, విజయశాంతి, లక్ష్మణ్, రామచంద్రరావు.. వీళ్లని బరిలోకి దింపలేకపోవడం పార్టీకి కచ్చితంగా మైనస్ అవుతుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.మరోవైపు బీజేపీ అభ్యర్థుల జాబితా ఎప్పుడెప్పుడు వస్తుందా అని కార్యకర్తలు తెగ ఎదురుచూశారు. మొత్తానికి 52 మందితో ఫస్ట్ లిస్ట్ విడుదల చేశారు. కానీ, ఆ లిస్టులో ఎక్కడా సీనియర్లు కనిపించలేదు. రాజాసింగ్, ఈటల రాజేందర్, రఘునందన్ మినహా. ఇక రెండో లిస్టులోనైనా సీనియర్లు ఉంటారనుకుంటే అందులోనూ కార్యకర్తలకు నిరాశే ఎదురైంది.ఇదిలావుంటే భారతీయ జనతా పార్టీ కేంద్రంలో మరోసారి అధికారంలోకి రావాలంటే లోక్సభ స్థానాల్లోనే గెలవాలి. అందుకే.. సీనియర్లను పక్కనపెడుతున్నదన్న వాదనలు వినిపిస్తున్నాయి. బీజేపీలో జరిగిన అంతర్గత మీటింగ్లోనూ.. పార్లమెంట్ ఎన్నికల్లోనే తాము పోటీ చేస్తామని సీనియర్లు చెప్పినందునే ఈ రెండు లిస్టులో వాళ్ల పేర్లు లేవు అనే చర్చ జరుగుతోంది. ఫైనల్గా జనంలో వినిస్తున్న టాక్ ఒక్కటే. సీనియర్లు పోటీకి దూరంగా ఉండడం అంటే దేర్ ఈజ్ సమ్థింగ్.. సమ్థింగ్.. అన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

## మరో ఐదేళ్లు ఉచిత రేషన్ పథకం

**న్యూఢిల్లీ, నవంబర్ 5 :**

కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ పేదలకు మరోసారి గుడ్ న్యూస్ చెప్పింది. కేంద్రం అందిస్తున్న ఉచిత రేషన్ పథకాన్ని మరో ఐదేళ్లు పొడిగించనున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. దీని ద్వారా 80 కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతారని, అన్ని వర్గాలకు ఉచిత బియ్యం అందుతుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శనివారం ఛత్తీస్గఢ్లో పర్యటించారు. ఎన్నికల సందర్భంగా జరిగిన ర్యాలీలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కాంగ్రెస్పై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఆర్థిక లాభాలకు ప్రాధాన్యత ఇస్తోందని.. తరచూ అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతోందని ఆరోపించారు."కాంగ్రెస్ ఆత్మగౌరవం - ఆత్మవిశ్వాసం గల పేదలను ద్వేషిస్తుంది. పేదలు ఎల్లప్పుడూ తన ముందు నిలబడి వేడుకోవాలని కోరుకుంటుంది. కాబట్టి అది పేదలను, పేదల్లానే ఉంచాలని కోరుకుంటుంది. కాబట్టి, ఇక్కడ అధికారంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం చేసే ప్రతి పనిని ఆపడానికి తన శక్తిని ఉపయోగిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది.. గత ఐదేళ్లుగా కాంగ్రెస్ చేస్తున్న అన్యాయం.. అవినీతిని మీరు సహించారు. నన్ను నమ్మండి, కేవలం 30 రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఆ తర్వాత మీరు ఈ సమస్య నుంచి విముక్తి పొందుతారు" అంటూ ప్రధానమంత్రి మోదీ హామీనిచ్చారు. అంతేకాకుండా, ప్రధానమంత్రి మొత్తం సమాజాన్ని కాంగ్రెస్ దుర్వినియోగం చేస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు. తాను దుర్వినియోగాలకు భయపడనని.. అందరి అభ్యున్నతే లక్ష్యమని తెలిపారు. కాంగ్రెస్ ను ఓడించి బీజేపీని గెలిపించాలని ప్రధాని మోదీ కోరారు. కాగా.. ప్రధాని మోదీ ప్రకటనలు రాజకీయ వేడిపుట్టించాయి. ఎన్నికలకు ముందు ఇప్పటికే భారతీయ జనతా పార్టీ మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇదిలాఉంటే.. ఛత్తీస్గఢ్లో అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతల్లో జరగనున్నాయి. తొలి విడతలో 20 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 7న, రెండో విడతలో మిగతా 70 స్థానాలకు నవంబర్ 17న పోలింగ్ జరగనుంది. ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ మధ్య పోటీ నెలకొంది.

# గౌడన్న.. నీ తోడెవరన్నా

**ఎండకు ఎండి, వానకు తడిసి, చలికి వనికి, ప్రాణం పోయేంత కష్టంలో కూడా చేతులు కమిలి పోయిన, కాళ్ళు నొప్పి పుట్టిన పొట్టకూటి కోసం కుటుంబాన్ని నెట్టుకు రావడం కోసం, గౌడన్నల కష్టం అంతా ఇంతా కాదు. జయభేరి కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ కలం నుండి అక్షర యజ్ఞానికి ప్రాణం పోసుకుంది...**



**జయభేరి, హైదరాబాద్ :**

40, 50 సంవత్సరాలో కూడా జీవనాధారాన్ని వదులుకోలేక చదువు అంతంత మాత్రమే ఉన్న గీత కార్మికుల పరిస్థితి ఇది. సంవత్సరంలో ఆరు నెలలు కులవృత్తి చేసుకున్న మళ్లీ ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి గౌడన్నలది.

**తెలంగాణ ఉద్యమంలో మేము సైతం అంటూ ఉద్యమానికి ఊపిరి పోసిన గౌడన్నల పాత్ర అంతా కాదు. రాష్ట్రం వస్తే బాగు పడతాం అనే ఆలోచనలు సన్నగిల్లుతున్న, ఇంకా ఆశతో ఎదురు చూస్తున్న వైనం ఇప్పుడు సొంత రాష్ట్రంలో స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత రెండు దఫాలుగా అధికారాన్ని చేజిక్కించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బెల్టు షాపులకు విచ్చలవిడిగా పర్మిషన్లు ఇచ్చి మా పొట్ట కొట్టారని వాదన గౌడ్ అన్నల నోట బలంగా వినిపిస్తోంది.**

గతంలో ఎన్నో గీత కార్మికుల సంఘాలు ధర్నాలు రాస్తారోకాలు నిరాహార దీక్షలు చేసినప్పటికీ వారికి కనీసం జీవన ఉపాధి కల్పించడం కోసం ప్రభుత్వం ఎటువంటి నిర్ణయాలు తీసుకున్న దాఖలాలు లేవు. ఎన్నికలు వచ్చినప్పుడే గౌడ్ అన్నల ఉనికి కనిపిస్తోందని ఈ రాజకీయ పార్టీలకు మా బలం ఏంటో తెలిసి కూడా అశ్రద్ధ చేస్తున్నారని ఆరోపణలు ఇప్పుడు గుప్పుమంటున్నాయి.

**గీత కార్మికుల కుటుంబాల్లోని ఆయా కుటుంబాలు ఉపాధి లేక వ్యవసాయం చేసిన కడుపు నిండకపోగా అప్పులపాలై పట్నం బాట పట్టిన కుటుంబాలు లేకపోలేదు. గౌడ్ అన్నల జాతిలో సర్దార్ సర్వాయి పాపన్నలాంటి ఉద్యమ ధీరుడు పుట్టిన గీత కార్మికుల జీవితాల్లో వెలుగు రేఖలు ఇంకా కనుచూపుమేరలో కనిపించడం లేదు. ఇక ప్రభుత్వం తూతూ మంత్రంగానే ఈత చెట్లు తాటి చెట్లు మొక్కలు అందజేసినప్పటికీ వాటి మనుగడకు ఎలాంటి సహాయం లేకపోవడంతో అరకొరగానే ఆ పథకం ముగిసిపోయినట్లే ననే వాదన లేకపోలేదు. అందుకే ఈ సమాజంలో గౌడన్నల పరిస్థితి. "మనుషులను నమ్ముకోవడం కంటే తాటి చెట్లను, ఈత చెట్లను నమ్ముకుంటే బాగుంటుంది" అనే సామెతను గుర్తు చేసుకుంటూ వారి జీవన వృత్తిని గర్వంగా చెప్పుకుంటున్నారు.**

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో గౌడ్ అన్నల సమస్యల పరిష్కారానికి ధర్నాలు రాస్తారోకాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, సొంత రాష్ట్రంలో కూడా గౌడన్నలకు కనీస గౌరవం దక్కట్లేదని ఆలోచన ఉప్పొంగుతుంది. ఇప్పుడు మళ్లీ ఎలక్షన్లో సమీపిస్తుండడంతో రాష్ట్రంలోని గౌడ్ అన్నల సమస్యలపై పోరాడే వ్యక్తికి మద్దతును ఇచ్చే విధంగా వారి ఉనికి కనిపిస్తోంది. సొంత రాష్ట్రంలో ఎక్సైజ్ మంత్రిగా ఉన్న శ్రీనివాస్ గౌడ్ కి అనేక విన్నపాలు తెలియజేసిన సంఘీభావం తెలిసినప్పటికీ గౌడన్నల జీవితాల్లో ఇంకా మెరుగుపడాల్సిన సంక్షేమ అభివృద్ధి ఇంకా కుంటూ పడుతూనే ఉంది అనే భావన ఆయా వర్గాల్లో చోటు చేసుకుంటుంది. చూడాలి రాబోయే ఎన్నికల్లో గౌడ్ అన్నలకు సరైన గౌరవం దక్కి స్వరాష్ట్రంలో తలెత్తుకొని గర్వించేలా గౌడ్ అన్నల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశిద్దాం...

**...కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్**
సీనియర్ జర్నలిస్ట్



## 3 రోజులు వైన్స్ షాపులు బంద్

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 5 :**

తెలంగాణలో మందుబాబులకు షాకింగ్ న్యూస్. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 3 రోజులు వైన్స్ షాపులు బంద్ కానున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 28 నుంచి 30 వరకూ అన్ని బార్లు, మద్యం దుకాణాలు మూసివేయాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి సంబంధించి బార్ల యజమానులకు సంబంధిత అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వాలని, ఆ 3 రోజులూ రాష్ట్రంలో ఎక్కడా కూడా మద్యం అందుబాటులో లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించింది. మళ్లీ డిసెంబర్ 1న మద్యం షాపులు తెరుచుకోనున్నాయి. తెలంగాణలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతుండగా సభలు, ర్యాలీలతో ప్రధాన పార్టీల నేతలు హోరెత్తిస్తున్నారు. పోలింగ్ సమయంలో మద్యం సరఫరా పూర్తిగా నిలువరించేలా ప్రణాళికలు రచిస్తున్నారు. ఎక్కడికక్కడ తనిఖీలతో అక్రమ మద్యం, నగదును సీజ్ చేస్తూ పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. కాగా, ఎన్నికల టైంలో లిక్కర్ సేల్స్ ఎక్కువైనా, వైన్ షాపులు, బార్లకు వెళ్లే సంఖ్య మాత్రం చాలా తక్కువే ఉంటుందని అంచనా వేస్తున్నారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కానీ, అభ్యర్థులకు సంబంధించిన వ్యక్తులు కానీ తమ పార్టీకే ఓటెయ్యాలని బెదిరించినా, మద్యం, డబ్బు, బహుమతులు పంపిణీ చేసినా, నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినా సీవిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. సంబంధిత వీడియోలు, ఫోటోలు, తీసి యాప్ లో అప్లోడ్ చేస్తే, వెంటనే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గుర్తింపు పొందిన రాష్ట్ర లేదా జాతీయ పార్టీ అభ్యర్థి కోసం అదే నియోజకవర్గంలో ఒక ఓటరు ప్రతిపాదిస్తే సరిపోతుంది. గుర్తింపు లేని పార్టీ అభ్యర్థి లేదా స్వతంత్ర అభ్యర్థి కోసం అదే నియోజకవార్గంలో 10 మంది ఓటర్లు ప్రతిపాదించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ రిజర్వుడ్ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు ఆయా వర్గాలకు చెందిన వారై ఉండాలి. సెక్యూరిటీ డిపాజిట్ కోసం జనరల్ అభ్యర్థులు రూ.10 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు చెల్లించాలి. ఒక్కో అభ్యర్థి పేరు మీద కేవలం ఒక అకౌంట్ మాత్రమే ఉండాలి.నామినేషన్ దాఖలు చేసే సమయంలో నోటరీ చేసిన అఫిడవిట్ సమర్పించాలి. అందులో అభ్యర్థి వివరాలు, ఆస్తి వివరాలు పూర్తిగా ఉండాలి. అభ్యర్థి వెంట రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి ఐదుగురికి మాత్రమే అనుమతి ఉంటుంది. నామినేషన్ దాఖలు చేసేటప్పుడు అధికారి కార్యాలయానికి 100 మీటర్ల లోపే ఊరేగింపు ఆపెయ్యాలి. నిబంధనల మేర అభ్యర్థి ప్రవర్తించకుంటే నామినేషన్ తిరస్కరించే అవకాశం ఉంటుంది.

## పదవే ఎజెండా..

ఐదేళ్లు ఏలనీకే ఎన్ని తిప్పలు పడాలె..
డబ్బులు ఖర్చు చేయనీకె ఎట్లైనా సంపాంయించాలె...
గోడ మీద పిల్లులోలె కాచుకొని కూర్చోవాలె.. టికెట్ ఎవరిస్తరని పార్టీలల్ల తొంగి చూడాలె.. ఇయ్యకుంటే పార్టీ ఫిరాయించాలె

పదవే ఎజెండా.. టికెట్టే మా జెండా..
పాపం..! అప్పటిదాకా పార్టీ జండా
మోసిన కార్యకర్తలు
నాయకుడు పార్టీ ఫిరాయించంగనే
జై కొట్టిన పార్టీకి నయ్ కొట్టాలి..
స్వార్థం నిస్వార్థాల యుద్ధంలో స్వార్థం
ధైర్యంగా గెలుస్తుంది..
ప్రజలు, జండా మోసినోళ్లే ఓడిపోతున్నారు

ఇవతల పార్టీల ఉన్నప్పుడు తిట్టినాయన
ఎదురుపడితే కావలిచ్చుకోవాలె..
జనాలు ఇది చూసి ముక్కున వేసుకోవాలె
లోపట లోపట అంతా మనోళ్లే.. బయటికి
సూడ అంతా పగోల్లే..

ఎలక్షన్లు వస్తున్నాయంటే చాలు ఎక్కడలేని ప్రేమ వొల్కవోయాలే..
నయానో, భయానో ఓట్లేపిచ్చుకోవాలె..
గెలిచినంక ఐదేళ్లు ప్రజలు కట్టిన పన్నులల్ల వంద రూపాయలు ఖర్చు చేయాలె..
జనాలనుండి వేలకు వేలు గుంజాలె..

రోడ్లు బిల్డింగులు చూసి అభివృద్ధని చెప్పకండి సార్లు..నిజమైన అభివృద్ధి అంటే
ఇదంతా కాదు లీడర్లు..! పేద,మధ్యతరగతి బతుకులు బాగుపడనీకె మీరేం జేస్తరో
చెప్పండ్రి జర..

**...సాలగ్రామ గిరిప్రకాశ్**

# ఆర్య వైశ్య సంఘ ఏకగ్రీవ తీర్మానం

**జయభేరి, ఉప్పల్ :**

ఏ ఎస్ రావు నగర్ వాసవి భావన్ లో ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కాసం వెంకట్ హరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల శ్రీనివాస గుప్త , బి ఆర్ ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. కేసీఆర్ నాయకత్వంలో, తెలంగాణ అభివృద్ధిలో అగ్రభాగాన నిలిచిందని, దేశానికే రోల్ మోడల్ గా ఎదిగిందని, మరోసారి కేసీఆర్ కి అవకాశం ఇస్తే బంగారు తెలంగాణగా మారుతుందనే బలమైన నమ్మకంతో, కాంగ్రెస్, బిజెపి పార్టీల మాయమాటలు నమ్మకుండా, ప్రజా సేవకుడు, పేదల పక్షపాతి అయినటువంటి బండారి లక్ష్మారెడ్డికి తమ సంపూర్ణ మద్దతు తెలుపుతూ, ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపియ్యాలని ఆర్య వైశ్య సంఘం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మద్దతు తెలిపిన ఆర్య వైశ్య సంఘానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, కేసిఆర్ నాయకత్వంలో, కేటీఆర్ ప్రత్యేక చొరవతో ఉప్పల్ నియోజకవర్గం ఎంతో





అభివృద్ధి చెందిందని, మరింత అభివృద్ధి జరగాలంటే మీరందరూ ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ గారిని మూడవసారి ముఖ్యమంత్రిని చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు గొల్లూరి అంజయ్య, కొత్త రామారావు, డివిజన్ ప్రసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, పెద్ది నాగరాజు, పెద్ది శ్రీనివాస్, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## మేరు కుల సంక్షేమ సంఘ ఏకగ్రీవ తీర్మాణం

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గం హెచ్ బి కాలని NTR నగర్ కమిటీ హాల్లో, మేరు కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రుద్రంగి కరుణాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దసరా ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యతిథిగా బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేరు కుల సంక్షేమ సంఘం వారు తమ సంఘానికి ఒక భవనం నిర్మించాలని అందుకు అనువైన కొంత స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేస్తూ, బండారి లక్ష్మారెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి, ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో అన్ని కుల సంక్షేమ సంఘాలకు న్యాయం జరిగిందని గుర్తుచేస్తూ, ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, తప్పకుండా భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## ఎన్నికల ప్రచారంలో డాక్టర్ ప్రీతి రెడ్డి

**జయభేరి, మేడిపల్లి :**

ఎన్నికల ప్రచారంలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 17 డివిజన్ లోని యువత కి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ప్రీతి రెడ్డి (మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ మల్లారెడ్డి హెల్త్ యూనివర్సిటీ), మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్ కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్, పప్పుల రాజేశ్వరి అంజి రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ బాలకృష్ణ విచ్చేసి డివిజన్ లోని యువతతో రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం అభ్యర్థి చామకూర మల్లారెడ్డిని కారు గుర్తుకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని, ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువత భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.





## కాంగ్రెస్ నుండి బిఅర్ఎస్ లోకి భారీ చేరికలు

**జయభేరి, ఉప్పల్ :**

కాంగ్రెస్ పార్టీనీ నమ్మి మోసపోయమంటూ, తెలంగాణకు భవిష్యత్తు బిఆర్ఎస్ పార్టీతోనే, కెసిఆర్ నాయకత్వంలోనే ఉంటుందని బలంగా నమ్ముతూ, నాచారం డివిజన్, అన్నపూర్ణ కాలనీకి నుండి బిఆర్ఎస్ గ్రేటర్ సీనియర్ నాయకులు సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో, బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## నాకు జన్మనిచ్చిన మల్లాపూర్ కు రుణపడి ఉంటా

**జయభేరి, ఉప్పల్ :**

మల్లాపూర్ డివిజన్ పఠాన్ బస్తిలో అల్తాఫ్, మునీరుద్దిన్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యతిధిగా బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కేసీఆర్ దయవల్ల మైనారిటీస్ చాల సంతోషంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేస్తూ, షాదిముబారక్ లాంటి పథకంతో ఎంతోమంది జీవితాల్లో వెలుగొచ్చిందని, రాబోవు ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి బండారి లక్ష్మారెడ్డిని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం అంటూ తమ పూర్తి మద్దతు ప్రకటిస్తూ, తమ బస్తీలో ఉన్న పలు సమస్యలు బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసు



కెళ్లారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మల్లాపూర్ తాను పుట్టిన ఉరంటూ గుర్తుచేశారు. తన దృష్టికి తీసుకొచ్చినటువంటి సమస్యలన్నీ తప్పకుండా పరిష్కరిస్తానని హామీనిచ్చారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని, మల్లాపూర్ డివిజన్ మరింత అభివృద్ధి చెందాలంటే, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగరాలని, అందరూ కారు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజారిటీతో గెలిపియ్యాలని కోరారు.

## బండారి లక్ష్మారెడ్డికి మద్దతు తెలిపిన తెలంగాణ ఆటో డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్

**జయభేరి, ఉప్పల్ :**

హబ్సిగుడ డివిజన్ లోని గ్రీన్ హిల్స్ కాలనీలో బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో తెలంగాణ ఆటో మోటార్స్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ నుండి 100 మంది డ్రైవర్లు స్వచ్ఛందంగా బిఅర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ వారు మాట్లాడుతూ.. మా యూనియన్ లో కొంతమంది డ్రైవర్ల ఆడబిడ్డలకు మెడిసిన్ సీట్ వచ్చి కూడా ఆర్థికంగా ఫీజు కట్టలేని పరిస్థితి ఉంటే, తక్షణమే స్పందించి తన సొంత డబ్బుతో ఫీజు కట్టి చదివిస్తున్న కలియుగ దేవుడు బండారి లక్ష్మారెడ్డి కి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో



గెలిపించుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు రోజు ఎంత కష్టపడతారో, వారికేం కావాలో కూడా తనకు బాగా తెలుసన్నారు. పేదల ఆరోగ్య భద్రతా దృష్ట్యా బిఆర్ఎస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో 15 లక్షల ఇన్సూరెన్స్ పెట్టిందని గుర్తుచేశారు. కేసీఆర్ గారు అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకం, పేదలకు మంచి జరగాలనే ఆలోచనలోంచి పుట్టిందేనన్నారు. తెలంగాణలో కేసీఆర్ సంక్షేమ పథకాలు లబ్ధిపొందని ఇల్లు లేదని, మేనిఫెస్టో లో పెంచిన పథకాలన్నీ మనకు రావాలంటే, ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## బిఎల్ఆర్ కు సంపూర్ణ మద్దతిచ్చిన సాయిసుఖ విస్తాస్

**జయభేరి, ఉప్పల్ :**

హబ్సిగుడ డివిజన్ లో దాదాపు 1200లకు పైగా జనాభా నివసించే సాయిసుఖ విస్తాస్ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయ్యడంతో అసోసియేషన్ సభ్యులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ నేథ్యంలో, ఉప్పల్ నియోజకవర్గంలో ఎవరైనా సరే ఆపదలో ఉండి అర్థరాత్రి ఫోన్ చేసినా కూడా వెంటనే స్పందించి ఆదుకునే ఆపద్భాందవుడు బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటేసి, భారీ మెజారిటీతో గెలిపిస్తాం అంటూ తమ పూర్తి మద్దతు తెలుపుతూనే, తమ కాలనీలో ఉన్న పలు సమస్యలు పరిష్కరించాలని బండారి లక్ష్మారెడ్డి గారి విజ్ఞప్తి చేశారు . ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గంలో కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని స్పష్టంగా వివరించారు. అలాగే తన దృష్టికి తీసుకొచ్చిన చిన్న చిన్న సమస్యలన్నింటికి హామీ ఇస్తూనే, ఉప్పల్ లో మరింత అభివృద్ధి జరగాలంటే, బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి, కేసీఆర్ ని హ్యాట్రిక్ ముఖ్యమంత్రి ని చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, హబ్సిగుడ డివిజన్ ప్రసిడెంట్ కాలేరు జై నవీన్, బి.వి.చారి తో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు తెలంగాణ జన నేస్తాలు

**జయభేరి, మేడ్చల్ :**

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు తెలంగాణ జన నేస్తాలు గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్. మూడుచింతలపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో ఉద్ధమర్రి గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ఏర్పటు చేసిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్. అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం అని, ఇందిరమ్మ రాజ్యం తోనే బంగారు తెలంగాణ కళ నేరవేర్తుంది అని ప్రజలకి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, మూడు చింతలపల్లి మండల్ గ్రామ అధ్యక్షులు కార్యదర్శిలు, సీనియర్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, మహిళా సెల్, s.c సెల్, బీసీ సెల్, st. సెల్, సేవ దళ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## మైనారిటీల సంక్షేమం బిఆర్ఎస్ తోనే సాధ్యం

**జయభేరి, ఉప్పల్ :**

మల్లాపూర్ డివిజన్, రామకృష్ణ ఫంక్షన్ హాల్లో, మమ్మద్ అక్బర్, మహ్మద్ బాబు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన మైనారిటీల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యతిథిగా బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరై మైనారిటీలకు దిశా నిర్దేశం చేశారు. మైనారిటీల సంక్షేమం బిఆర్ఎస్ తోనే సాధ్యం అంటూ, ఉప్పల్ నియోజకవర్గంలో మైనారిటీల కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ఓటర్లకు స్పష్టంగా వివరించారు. ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే, వచ్చే 5సంవత్సరాలు ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్తానని, బిఆర్ఎస్ కార్యకర్తల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామని బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, రాష్ట్ర మైనారిటీ నాయకులు బద్రుద్దిన్ మరియు వివిధ కాలనీల ముస్లిం నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణలో హ్యాట్రిక్ విజయం

**జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణలో మరోసారి హ్యాట్రిక్ విజయం సాధించడం లక్ష్యంగా మేడ్చల్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలని సంకల్పంతో మన మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి చామకూర మల్లారెడ్డి కి మద్దతుగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అద్వర్యం డివిజన్లో ప్రజలతో భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నరు. మేయర్ జక్క వెంకట్ రెడ్డి, 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మంత్రి మల్ల రెడ్డి కి మద్దతుగా ఏర్పాటు చేసిన రోడ్ షో లో BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, పెద్దలతో కలిసి పాల్గొన్నారు.





## BRS ని గద్దె దించే బాధ్యత మీరు తీసుకోండి

మీ పిల్లల భవిష్యత్తు బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుంది.... మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్. మూడుచింతలపల్లి మండలం ఉషారుపల్లి, కేశవపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమములో పాలుగొన్న మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి గారు మరియు మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్. రాష్ట్ర ప్రభుత్వానికీ నిరుద్యోగుల ఓట్లు కావలి కాని వారి భవిష్యత్తు అవసరం లేదు. ఉద్యోగాలు ఇవ్వక యువత జీవితాలతో ఆడుకుంటున్న BRS కావాలా..? ప్రతి ఏట మొదటి నేలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసే కాంగ్రెస్ కావాలా..? నిరుద్యోగులు అంతా ఒక్కసారి ఆలోచించండి. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, మూడు చింతలపల్లి మండల్ గ్రామ అధ్యక్షులు కార్యదర్శిలు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్, మహిళా సెల్,s.c సెల్, బీసీ సెల్, st. సెల్,సేవ దళ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




**ఎవరికీ సాధ్యం కాని సచిన్ రికార్డును సమం చేసిన కింగ్ కోహ్లీ**

**దక్షిణాఫ్రికాతో టీమిండియా మ్యాచ్..**

**119 బంతుల్లో 100 పరుగులు చేసిన కోహ్లీ**

**సచిన్ 49 సెంచరీల రికార్డు సమం చేసిన కింగ్**

**తన పుట్టినరోజు నాడే అద్భుత రికార్డు సొంతం చేసుకున్నవైనం**

jayabheridaily.com
ప్రభాత జయభేరి



## క్యాడర్ లేని కాంగ్రెస్ నుండి బలమైన బిఆర్ఎస్ కి భారీ చేరికలు

**జయభేరి, నాచారం:**

కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని, అహర్నిశలు కష్టపడి పనిచేసిన నాయకులకు తగిన న్యాయం జరగకపోవడంతో, తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ ఖాళీ అవుతున్న విషయం విదితమే, ఈ నేపథ్యంలో తెలంగాణకు బిఆర్ఎస్ పార్టీతోనే భవిష్యత్ ఉందని, కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ ఉన్నత స్థాయిలో నిలుస్తుందని బలంగా నమ్ముతూ, ఈరోజు గ్రేటర్ సీనియర్ నాయకులు సాయిజెన్ శేఖర్ గారి ఆధ్వర్యంలో, బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో, నాచారం విలేజ్ మరియు బాబానగర్ దర్గా నుండి దాదాపు 500 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వగతం తెలిపారు






## మల్లారెడ్డి గెలుపును ఎవరు అడ్డుకోరు

**జయభేరి, శామీర్ పేట్:**


మల్లారెడ్డి గెలుపును ఎవరు అడ్డుకోరని బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మూడు చింతలపల్లి మండలం అనంతరం గ్రామంలో సర్పంచ్ మెరుగు నరసింహారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రామ్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు గౌస్ బాష ఆధ్వర్యంలో యాదవ సంఘం అధ్యక్షుడు సలేంద్రి ఐలయ్య తో పాటు యాదవ సంఘానికి చెందిన సభ్యులు సుమారు 200 మందికి పైగా వివిధ పార్టీల నుంచి టిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ కూర మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో మల్లారెడ్డి గెలుపు ఖాయమని దీమా వ్యక్తం చేశారు. మల్లారెడ్డి గెలుపు కొరకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేష్ గౌడ్. కో ఆప్షన్ సభ్యుడు గౌస్ బాష. తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ గ్రామ ఎన్నికల ప్రచారం

**జయభేరి, శామీర్ పేట్:**

బీఆర్ఎస్ తోనే అభివృద్ధి, సంక్షేమమని సాధ్యమని ఎంపీపీ ఎల్లూబాయిబాబు అన్నారు. శామీర్ పేట్ మండలంలోని శామీర్ పేట్, అలియాబాద్, యాడారం, మురహర్ పల్లి, లాల్ గడి మలక్ పేట్, బాబాగూడ, పొన్నాల్, మూడుచింతలపల్లి మండలంలోని అనంతారం, లక్ష్మాపూర్, మూడుచింతలపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎల్లూబాయిబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమాలు సాధ్యమని అందుకోసమే బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లూభాయిబాబు, అలియాబాద్ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్, రైతుబంధు సమన్వయ కమిటీ కంఠం కృష్ణా రెడ్డి ,పార్టీ అధ్యక్షుడు శ్రీ నివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు మన్మచారి, మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, వార్డు సభ్యుడు గోపి, నాయకులు గణేష్, పాషా, తదితరులు పాల్గొన్నారు.



## 25 రూపాయలకే కేజీ ఉల్లిపాయలు

ఉల్లి ధరలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు శుభవార్త తెలిపింది. 25 రూపాయలకే కేజీ ఉల్లిపాయలు. దీనికోసం రిటైల్ అవుట్ లేట్ల్ ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయనుంది లో రాయితీతో ఉల్లిపాయలు అందించనుంది ప్రస్తుతం మార్కెట్లో కేజీ ఉల్లిపాయలు 80 నుంచి 100 రూపాయలకు చేరుకుంది.

# బైక్ ర్యాలీతో ప్రతిపక్షాలకు చెమటలు పట్టాయి




## మేడ్చల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మల్లారెడ్డి

మేడిపల్లి మండలంలోని బోడుప్పల్, పిర్జాదిగూడ జంట కార్పొరేషన్ల లో మేడ్చల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి కి మద్దతుగా జంట కార్పొరేషన్ల మేయర్లు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేషన్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు కార్యకర్తలు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ రోడ్ షో లో నిర్వహించడం జరిగింది. అనంతరం చెంగిచర్ల రోడ్ లో జరిగిన సభలో పాల్గొనడం జరిగింది. ఈ ర్యాలీ చూసిన తర్వాత మల్లారెడ్డికి యువతలో ఉన్న క్రేజ్ ఏంటో అర్థం అవుతుందని 2000 వేలాదిమంది యువకులు బైక్ ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొని మల్లారెడ్డికి మద్దతుగా నిలబడడం చాలా సంతోషంగా ఉందని.. ఈ ఆదివారం జరిగిన బైక్ ర్యాలీతో ప్రతిపక్షాలకు చెమటలు పట్టాయని ఇదే స్ఫూర్తి తో మేడ్చల్ ప్రజలు మంత్రి మల్లారెడ్డి రెండోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపిస్తారని.. ర్యాలీలో పాల్గొన్న నాయకులకు, యువకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ దయాకర్ రెడ్డి, బోడుప్పల్ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, జంట కార్పొరేషన్ల మేయర్లు జక్క వెంకట్ రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్లు లక్ష్మి రవి గౌడ్, శివ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువనాయకులు డా. భద్ర రెడ్డి, డా. ప్రీతి రెడ్డి, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అబద్ధాల మల్లారెడ్డిని ఇంటికి సాగనంపాలి

## కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను అమలుచేస్తాం

**జయభేరి, శామీర్ పేట్:**

అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసగించిన బిఆర్ స్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అబద్ధాల మల్లారెడ్డిని ఇంటికి సాగనంపాలని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర జంగయ్య యాదవ్ అన్నారు. ఆదివారం ముడుచింతలపల్లి మండలం ఉద్దమర్రి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయని ప్రారంభించి , ఆద్రాస్ పల్లి, కేశ్వపూర్ లో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తో కలిసి గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కెసిఆర్ దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి దళితులను మోసం చేశాడని, ప్రజలకు డబల్ ఇండ్లు ఇస్తానని మొండి చేయి చూపించారని ఎద్దేవా చేశారు. గ్యాస్ ధర పెంచి మహిళలపై భారం మోపడని అన్నారు. విద్యార్థులకు కేజీ టు పేజీ విద్యనందిస్తానని చెప్పి ఉపాధ్యాయులు లేక పాఠశాలను మూతవేసే దిశగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని విమర్శించారు. దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు, గిరిజన బందు, ఇస్తానని చెప్పి ప్రజలను మోసం చేసిందని అన్నారు. అవినీతి మంత్రి మల్లారెడ్డి భూములను దోచుకోవడానికి మంత్రి అయ్యాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సోనియా గాంధీ ప్రకటించిన



ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలను మోసగించిన మల్లారెడ్డిని ప్రజలు తరిమి తరిమి కొడతారని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మహిళలను కోరారు. గ్రామంలోని సమస్యలను తనకు ఒక లెటర్ ద్వారా రాసి ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పక్కాగా అమలు పరుస్తామని అన్నారు. స్థానిక మంత్రి ఒక ప్రజా ప్రతినిధిగా కాకుండా ఓ జోకర్ల బ్రోకర్ల వ్యవహరిస్తూ ప్రజలను నట్టేట ముంచాడని ఆరోపించారు. ఆద్రాస్ పల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొమ్మలపల్లి నరసింహ యాదవ్. మాజీ సర్పంచ్ పత్తి యాదగిరి, వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవసరమైన స్కిల్స్ పైన దృష్టి పెట్టాలి

**జయభేరి, శామీర్ పేట్:**

విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు అధ్యాపకులు విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన స్కిల్స్ పైన దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఎక్స్ లెన్సియా గ్రూప్స్ ఆఫ్ కాలెజ్సీ వ్యవస్థాపక డైరెక్టర్ మురికి వెంకట్ అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ ఉప్పరపల్లిలోని ఎక్స్ లెన్సియా గ్రూప్ ఆఫ్ కాలెజ్సీలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఎక్స్ లెన్సియా మోడల్ యూనైటెడ్ నేషన్స్(ఈఎంయూఎన్) ఈవెంట్ ఆదివారం సాయంత్రం ఆట్టహాసంగా ముగిసింది. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ఎక్స్ లెన్సియా మోడల్ యూనైటెడ్ నేషన్ స్(ఈఎంయూఎన్) ఈవెంట్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఈవెంట్లో 450



మంది విద్యార్థులు పాల్గొని దేశంలో ప్రస్తుత పరిస్థితులు, పర్యావరణ, పౌరుల బాధ్యత వంటి అంశాల్లో నిర్వహించి చర్చల్లో పాల్గొని సమస్యలు వాటికి పరిష్కారాలపై చక్కటి సమాదానాలు, సూచనలు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి ఎంయూఎన్ ఈవెంట్స్ తో విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగదాయకం అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పుడు చదువు అనే కోణంలోనే కాకుండా విషయ పరిజ్ఞానం, విజ్ఞానం చిన్ననాటి నుంచి ఏవిధంగా అందించాలి అనే ఆలోచనతో ముందుకు సాగాలన్నారు. విద్యార్థులకు అవసరమైన స్కిల్స్ పైన దృష్టి పెట్టడంతో వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగదాయకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఆసియా కెమ్ బ్రిడ్జ్ అసిస్మెంట్ ఇంటర్నేషనల్ ఎడ్యూకేషన్ రీజనల్ డైరెక్టర్ మహేశ్, యూత్ ఎంగేజ్మెంట్ అసిస్టెంట్ మౌలీ శర్మ, ఎక్స్ లెన్సియ లర్నింగ్ అండ్ డెవలప్మెంట్ మేనేజర్ స్వాతి, హెచ్ఓడి జయరాజ్, గ్రేడ్ 11 సీబీఎస్ఈ ప్రధాన కార్యదర్శి అధర్వ్ ఫిరోజ్, ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నరసరావుపేట మండలం రావిపాడు గ్రామ సమీపంలోని హెచ్,పి పెట్రోల్ బంకు పక్కన ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీ పంచర్ వేసుకుంటున్న క్రమంలో చల్లగుండ్ల అడ్డరోడ్డు నుంచి నరసరావుపేట వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం మంతెనవారిపాలెం కొండముది రవీంద్రగా గుర్తించారు. ఘటన స్థలానికి నరసరావుపేట రూరల్ పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు.

# అనన్య పాండేకు ఇష్టమైన డ్రింక్ ఇదే..!

ఉదయాన్నే కాఫీ తాగనిదే మనలో చాలా మందికి రోజు ప్రారంభం కాదు. కాఫీతో రోజును ప్రారంభిస్తే రోజంతా ఉత్సాహం, ఉత్తేజం వెన్నంటి ఉంటాయని కాఫీతో ఆ కిక్కే వేరని అంటుంటారు. కాపిచినో, ఎస్‌ప్రెస్సో, ఫ్లాట్ వైట్, కార్టడో వెరైటీ ఏదైనా కాఫీతో సేద తీరాల్సిందే అనే వారే అధికం. ఇక మనతో పాటు బాలీవుడ్ సెలబ్రిటీలు కాఫీని ఆస్వాదించకుండా రోజు గడపలేం అంటున్నారు. ఇటీవల బాలీవుడ్ భామ అనన్య పాండే తన ఇన్‌స్టాగ్రాం స్టోరీస్‌లో ఆమె కాఫీ మగ్ ఫొటోను షేర్ చేశారు. తనను దీటుగా మలిచేవి అంటూ ఈ ఫొటోకు ఆమె క్యాప్షన్ ఇచ్చారు.





# రాజీ లేకుండా కష్టపడుతున్న తారక్

'ఆర్.ఆర్.ఆర్' తర్వాత తారక్ నుంచి సినిమా రాలేదు. పైగా రాజమౌళి సినిమా తర్వాత సినిమా అంటే, సదరు దర్శక, నిర్మాతలకు భయం, బాధ్యత రెండూ ఉండాల్సిందే. ఓ విధంగా దర్శకుడికి ఇది సవాల్. కొరటాల శివకైతే డబుల్ సవాల్. అందుకే కసితో తెరకెక్కిస్తున్నాడు 'దేవర'ను. హీరోయిన్‌గా జాన్వీ కపూర్‌ని, విలన్‌గా సైఫ్ ఆలీఖాన్‌ని తీసుకున్నాడు. యాక్షన్ సన్నివేశాల కోసం హాలీవుడ్ నుంచి ఫైట్ మాస్టర్లను దింపాడు. తారక్‌తో ప్రమాదకరమైన విన్యాసాలే చేయిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. తారక్ కూడా రాజీ లేకుండా కష్టపడుతున్నాడని యూనిట్ వర్గాల సమాచారం. కథ రీత్యా ఇందులో అండర్‌వాటర్‌లో ఫైట్ ఉంటుందట. దానికోసం రోజుల తరబడి శిక్షణ కూడా తీసుకున్నాడట తారక్. ఈ సినిమాలో యాక్షన్ సన్నివేశాలు హైలైట్ కానున్నాయని తెలుస్తున్నది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. తారక్, జాన్వీల మధ్య కీలక సన్నివేశాలను కొరటాల తెరకెక్కిస్తున్నారు. రెండు భాగాలుగా తెరకెక్కుతున్న 'దేవర' తొలి భాగం వచ్చే ఏడాది ఏప్రిల్ 5న విడుదల కానుంది.

# చలిలో టబ్‌లో కూర్చున్న సమంతా..

ఆరోగ్యం చేజారుతుందని తెలియగానే మనిషిలో జాగ్రత్తలు పెరిగిపోతుంటాయి. శరీరంపై ఎక్కడలేని శ్రద్ధ మొదలవుతుంది. మనిషి నైజం అది. దానికి సమంత కూడా మినహాయింపేంకాదు. తను మయోసైటిస్‌తో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ డిసీజ్ ఉందని తెలిసినప్పట్నుంచీ దాన్ని తగ్గించుకోవటానికి తను ఎంత శ్రమపడుతుందో మాటల్లో చెప్పలేం. విదేశాల్లో వైద్యం చేయించుకుంటూ, కఠినమైన వ్యాయామాలు చేస్తూ, మనసును ఉల్లాసంగా ఉంచుకుంటూ, ఇష్టమైన పనులు చేస్తూ, ఓ వైపు జీవితాన్ని ఎంజాయ్ చేస్తూ, మరోవైపు వ్యాధిని కూడా తగ్గించుకుంటూ క్రమబద్ధమైన జీవితాన్ని గడుపుతుంది సామ్. ఇందులో భాగంగా రీసెంట్‌గా తన ఇన్‌స్టాలో ఓ వీడియోను పోస్ట్ చేసింది సమంత. ఈ వీడియోలో తను 150 డిగ్రీల చలిలో ఉండే ఓ టబ్‌లో కూర్చుంది. దీన్ని క్రైరో థెరపీ అంటారని, దీనివల్ల వ్యాధికారక క్రిములతో పోరాడే తెల్లరక్తకణాలు పెరుగుతాయని, అలాగే రక్తప్రసరణ సరిగ్గా జరుగుతుందని సమంత పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వీడియోను అభిమానులు బాగా వైరల్ చేస్తున్నారు.






# క్లూస్ టీమ్ నేపథ్యంలో..

కార్తీక్‌రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'అథర్వ'. మహేష్ రెడ్డి దర్శకుడు. సుభాష్ నూతలపాటి నిర్మాత. డిసెంబర్ 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ప్రస్తుతం సెన్సార్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేస్తూ శనివారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఒక నేరం జరిగినప్పుడు క్లూ అనేది చాలా ముఖ్యం. సరైన ఆధారాలు లేకుండా కేసును పరిశోధించలేం. క్రైమ్ ఇన్వెస్టిగేషన్‌లో కీలమైన క్లూస్ డిపార్ట్‌మెంట్ నేపథ్యంలో నడిచే కథ ఇది. ఈ సినిమాలో హీరో కార్తీక్‌రాజు బయోమెట్రిక్ ఎనలిస్ట్‌గా కనిపిస్తారు. సిమ్రాన్ చౌదరి జర్నలిస్ట్‌గా నటిస్తున్నది. సస్పెన్స్, క్రైమ్ థ్రిల్లర్‌గా ఆకట్టుకుంటుంది' అన్నారు. ఇప్పటివరకు ఎవరూ టచ్ చేయని కథాంశమిదని హీరో కార్తీక్ రాజు తెలిపారు. టీమ్ అంత పాషన్‌తో ఈ సినిమాను తెరకెక్కించామని నిర్మాత పేర్కొన్నారు.

# ఒక్కటైన అమలాపాల్‌జగత్ దేశాయ్.. ట్రెండింగ్‌లో స్టిల్స్

మాలీవుడ్ నుంచి వచ్చి.. తెలుగులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది అమలాపాల్. మలయాళం, తమిళం, తెలుగు భాషల్లో సినిమాలు చేస్తున్న అమలా పాల్ రెండో పెళ్లికి రెడీ అయినట్టు ఇటీవలే అప్‌డేట్ కూడా వచ్చింది. అమలాపాల్ లాంగ్ టైమ్ బాయ్‌ఫ్రెండ్, టూరిజం, హాస్పిటాలిటీ ప్రొఫెషనల్ జగత్ దేశాయ్ తో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టింది. ఇవాళ కోచిలో జరిగిన వెడ్డింగ్ ఈవెంట్‌లో అమలాపాల్‌జగత్ దేశాయ్ ఒక్కటయ్యారు. దీనికి సంబంధించిన స్టిల్స్ ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. ఇటీవలే బర్త్ డే సెలబ్రేషన్స్‌లో భాగంగా అమలాపాల్‌కు జగత్ దేశాయ్ వెడ్డింగ్ ప్రపోజల్ పెట్టాడు. అంతేకాదు అమలాపాల్ ఎంగేజ్‌మెంట్ వైబ్స్‌కు సంబంధించిన స్టిల్స్ ను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయగా.. నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. అందరూ కలిసి జీవితకాలం కలిసే జీవించే వేడుకను మొదలుపెట్టిన పార్టీ నుంచి మా ప్రేమ కథ చిగురిస్తుంది.. అంటూ అమలాపాల్ షేర్ చేసిన ఫొటోలు, వీడియో నెట్టింట వైరల్ అవుతున్నాయి. కొత్త జీవితంలోకి అడుగుపెట్టిన అమలాపాల్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు మూవీ లవర్స్, అభిమానులు. మలాపాల్ ప్రస్తుతం మలయాళంలో Dvija సినిమా చేస్తోంది. Aadujeevithamలో కూడా నటిస్తోండగా.. పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. దీంతోపాటు మరో సినిమాలో కూడా నటిస్తోంది. అమలాపాల్ పాపులర్ డైరెక్టర్ ఏఎల్ విజయ్‌ను 2014లో పెళ్లి చేసుకోగా... ఆ తర్వాత వ్యక్తిగత కారణాలతో 2017తో విజయ్ నుంచి విడాకులు తీసుకుందని తెలిసిందే.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com